RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 290 | బుధవారం, ఏప్రిల్ 01 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ. | పేజీలు : 6 వెల : రూ. 5.00


Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

### తెలంగాణా గ్రామాలకు కేంద్రం అదిరిపోయే శుభవార్త..

# రూ.247.9 కోట్ల విడుదల

**కేంద్ర ప్రభుత్వం 1500 కోట్ల రూపాయలకు పైగా గ్రాంట్ లను విడుదల చేసింది**

**న్యూఢిల్లీ, మార్చి 31:**తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం శుభవార్త చెప్పింది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు తెలంగాణ సహా ఆరు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం 1500 కోట్ల రూపాయలకు పైగా గ్రాంట్ లను విడుదల చేసింది. ఇక తెలంగాణ రాష్ట్రానికి ఈ సందర్భంగా కేంద్రం తీపి కబురు చెప్పింది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల బలోపేతానికి 247.9 కోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తూ కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ కీలక ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్రంలోని 12 వేల 600 గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి త్వరితగతిన జరగడానికి అవకాశం ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తం అయింది. అన్‌టైడ్ గ్రాంట్స్ నుంచి నిధులు2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దిష్ట వినియోగ నిబంధనలు లేని నిధులు-



అన్‌టైడ్ గ్రాంట్స్ నుంచి 247.94 కోట్ల రూపాయలు కేంద్రం మంజూరు చేసింది. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత అన్ టైడ్ గ్రాండ్స్ కింద ఈ నిధులను కేటాయించింది. దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలకు కలిపి మొత్తం 1500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయగా, అందులో తెలంగాణకు ప్రత్యేక ప్రాధాన్యత లభించినట్టు స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన ఈ నిధులతో పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. క్షేత్రస్థాయిలో పాలనను మరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చేందుకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని అధికారులు భావిస్తున్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామసభలు నిర్ణయించిన గ్రామాల పరిధిలోని వివిధ పనులకు ఈ నిధులను ఖర్చు చేసే వెసులుబాటు ఉంటుంది. ముఖ్యంగా గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం, మురికినీటి కాలువల మరమ్మత్తులు, వీధి దీపాలను ఏర్పాటు చేయడం, స్మశాన వాటికల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను ఉపయోగించనున్నారు. పల్లె సీమలే దేశానికి పట్టు కొమ్మలు దోహదం చేస్తుంది.

## దేశంలో ఇంధన పరిస్థితి అదుపులో ఉంది



**వావ్ థరాద్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇంత సంక్షోభంలోనూ ఇండియాలో పరిస్థితి అదుపులో ఉందని చెప్పారు. భారత్ సమర్థవంతంగా అమలు చేస్తున్న విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రి గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారంనాడు అసర్వా-అసర్వా-ఖేద్‌బ్రహ్మ రైలు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జాతీయ సంఘీభావం అవసరమైన ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నేతలు భయాలు, వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారని తప్పుపట్టారు. చిక్కులు మరింత పెరుగుతాయని కాంగ్రెస్ ఎదురుతెన్నులు చూస్తోందని, తమ రాజకీయ ప్రయోజనాల కోసం పరిస్థితిని వాడుకునేందుకు రాజకీయ రాబందులా ఎదురు చూస్తోందని విమర్శించారు. సోలార్ విద్యుత్ రంగంలో గుజరాత్ ముందంజలో ఉంటూ వెలుగులు సందర్భంగా ప్రశంసించారు.

## అమెరికా పర్యటనకు కేటీఆర్..

**మరోసారి గ్లోబల్ వేదికపై ప్రసంగించనున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**



**హైదరాబాద్ :**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమెరికా పర్యటనకు బయల్దేరి వెళ్లారు. వారం రోజుల పాటు ఆయన అమెరికాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మరోసారి గ్లోబల్ వేదికపై ఆయన స్వరాన్ని వినిపించనున్నారు. కొలంబియా యూనివర్సిటీ నిర్వహిస్తున్న బిజినెస్ కాన్ఫరెన్స్‌లో కేటీఆర్ పాల్గొననున్నారు. కొలంబియా ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ - 2026లో ప్రసంగించనున్నారు. కేటీఆర్ పర్యటనతో తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు మెరుగుపడవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బీజేపీ అనాగరిక పార్టీ.. నిప్పులు చెరిగిన మమత

**బంకురా:** భారతీయ జనతా పార్టీ (దీజీూ)పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ (ఘీుఎఘ్ఘు దీఘుఅవతీయవవ) నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలో బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతా బెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లో తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హరియాణ, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని



ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. ఈసీఐపై విమర్శలుభారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటాయని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టార్గెట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బిహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ ప్రక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్‌సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అమలు చేస్తుందని హెచ్చరించారు.

# అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పహిల్వాన్ భాష మాట్లాడుతుండు

### : హరీష్‌రావు

**హైదరాబాద్ :**అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పహిల్వాన్ భాష మాట్లడుతున్నడని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. సోమవారం అసెంబ్లీ మీడియా హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ డొల్ల అని, అందుకే దానికి సంబంధించిన పత్రాలను చించివేశామని హరీష్‌రావు చెప్పారు.



తెలంగాణ ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరిస్తున్నదని అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారని, కానీ ఆ హామీలను ఈ సర్కారు నెరవేర్చలేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని మాటతప్పారని అన్నారు. తెలంగాణ పర్యాటకంప్రభుత్వ మోసాన్ని తెలిపేందుకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపామని, అందుకు నీటిపారుదల శాఖ పద్దుపై చర్చ సమయంలో మమ్మల్ని సస్పెండ్ చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్‌లు, ఉద్యోగాలపై నిలదీశామని అన్నారు. 16 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు సభలో ప్రభుత్వమే చెప్పిందని చెప్పారు.

### శబరిమలపై మాట్లాడరే ?


## మోడీకి రాహుల్ సూటి ప్రశ్న



**న్యూఢిల్లీ, మార్చి 31:**కేరళలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల ప్రచారంలోనూ మాటల వేడి పెరుగుతోంది. కేరళలో ఈసారి అధికార ఎల్డీఎఫ్, విపక్ష యూడీఎఫ్ మధ్య హోరాహోరీ పోరు తప్పదన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న విపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ ప్రధాని మోడీని టార్గెట్ చేశారు. ముఖ్యంగా అన్ని విషయాలు మాట్లాడుతున్న ప్రధాని మోడీ.. శబరిమలలో జరిగిన చోరీపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. హిందూమత పరిరక్షకుడని చెప్పుకునే ప్రధాని కేరళకు వచ్చినప్పుడు శబరిమల గురించి ఏమీ మాట్లాడరని కన్నూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్రంలో సీఎం పినరయి విజయన్‌కు ఎలా మద్దతు ఇస్తోందని రాహుల్ ప్రశ్నించారు. ముందుగా ప్రధాని ఎక్కడికి వెళ్లినా దేవాలయాలు, మతం, దేవుళ్ల గురించే మాట్లాడతారు. కానీ ప్రధాని కేరళకు వచ్చినప్పుడు, ఆయన ఆక్షేపించారు.

### హోర్ముజ్ సంగతి తర్వాత యుద్ధం ముగించేద్దాం..


## ట్రంప్ మరో షాక్ ..



**అమెరికా :**ఇరాన్ను తక్కువ అంచనా వేసి ఇజ్రాయెల్ తో కలిసి యుద్ధాన్ని ప్రారంభించిన అమెరికాకు దాన్నుంచి ఎలా బయటపడాలో తెలియడం లేదు. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి విష యంలో ఇరాన్ ను పూర్తిగా తక్కువ అంచనా వేసిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు అదే కీలకంగా మారి ప్రపంచ చమురు మార్కెట్లపై ఒత్తిడి పెం చేస్తుండటంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. అలాగని ఇరాన్ పై భూతల దాడులకు దిగితే హోర్ముజ్ ను పూర్తిగా మూసేస్తామన్న ఇరాన్ హెచ్చరికలతో ట్రంప్ రూటు మారుస్తున్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే ఖర్గ్ ద్వీపంతో పాటు ఇరాన్ లోని విద్యుత్ మౌలిక సదుపాయాలపై భారీ దాడులు చేసి సర్వనాశనం చేస్తానని నిన్న ప్రకటించిన ట్రంప్.. తన సన్నిహితులకు మాత్రం మరో వెర్షన్ చెప్పారు. హోర్ముజ్ జలసంధి తెరిపించాలని పట్టుబడితే మొత్తం ఇరాన్ వార్ లో తమ పరిస్థితి తలకిందులు అయ్యేలా ఉందని, అందుకే దాంతో సంబంధం లేకుండానే వచ్చే వారం ఈ యుద్ధం ముగించే విషయం ఆలోచిస్తున్నట్లు ట్రంప్ తన సన్నిహితులతో చెప్పినట్లు తెలుస్తోంది. రూటు మార్చిన ట్రంప్‌హోర్ముజ్ జలమార్గాన్ని పూర్తిగా తిరిగి తెరవడానికి చేపట్టే సంక్లిష్టమైన ఆపరేషన్, ట్రంప్ నివేదిక పేర్కొంది.

# ఏపీ ప్రభుత్వం మరో ఎన్నికల హామీ అమలు

**అమరావతి, మార్చి 31:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల హామీ అమలుకు సిద్ధమైంది. రేపు (బుధవారం) నుంచే ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది. దీని ద్వారా 1.04 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు ఈ హామీ అమలు ద్వారా మరింత మందికి ప్రయోజనం దక్కనుంది. ఏపీ ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీ అమలుకు సిద్ధమైంది. చేనేతలకు 'పవర్' గిఫ్ట్ ప్రకటిస్తూ విధి విధానాలు ఖరారు చేసింది. రేపటి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత విద్యుత్ అమలు చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్లు ఫ్రీగా ఇవ్వనున్నారు. దీంతో, ఏడాదికి రూ.150 కోట్లు ఖర్చు ప్రభుత్వం చేయనుండగా.. 1,04,488 చేనేత కుటుంబా లకు లబ్ధి కలనుంది. దీంతో.. ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నట్లైందని




కూటమి నేతలు చెబుతున్నారు. చేనేత పరిశ్రమకు ఉచిత విద్యుత్ పథకం అమలు వల్ల ఏడాదికి రూ.85 కోట్ల మేర ప్రభుత్వంపై భారం పడనుంది. ఉచిత విద్యుత్ వల్ల 93 వేల మగ్గాలు, 10,534 మర మగ్గాలతో కలిపి 1,03,534 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.

చేనేతలకు అండగా ప్రభుత్వంతాజాగా ఈ పథకం అమలు ద్వారా మగ్గానికి నెలకు రూ.720, ఏడాదికి రూ.8,640, మర మగ్గాల నెలకు రూ.1,800, ఏడాదికి రూ.21,600 లబ్ధి కలుగుతుందని అధికారులు వివరించారు. ఆప్కో ద్వారా చేనేత సహకార సంఘాలకు రూ.7కోట్ల బకాయిలు చెల్లించినట్లు వెల్లడించారు. ఆప్కోలో రెడీమేడ్ దుస్తుల అమ్మకాలతో నేతన్నలకు ఉపాధి పెరిగిందని, ఈ-కామర్స్ ద్వారా చేనేత వస్త్రాలు విక్రయిస్తున్నామని వివరించారు. చేనేతల్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, వారికి అవస మైన రుణాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మార్కెటింగ్ వంటి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా చేనేత ఉత్పత్తులను సమర్థవంతంగా మార్కెటింగ్ చేయగలుగుతున్నారని అధికారులు వివరించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# అప్రమత్తతతో దొంగతనాన్ని అడ్డుకున్న మహిళా కార్మికురాలు

**- జీఎం ఎన్. రాధాకృష్ణ ప్రశంసలు**



**హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల :**మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో అత్యంత అప్రమత్తత, నిజాయితీ ప్రదర్శించిన కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్‌షాప్ జనరల్ అసిస్టెంట్ ఎం. శ్రీ లతను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జియం) ఎన్. రాధాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్‌షాప్‌లో మొదటి షిఫ్ట్‌లో విధుల్లో ఉన్న ఎం. శ్రీలత, వర్క్‌షాప్‌లోని విలువైన సామాగ్రిని అదే గనిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి దొంగతనంగా తరలిస్తుండటం గమనించారు. ఏమాత్రం తడబడకుండా ఆమె సదరు వ్యక్తిని పట్టుకొని, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఆమె సమయస్ఫూర్తి వల్ల సంస్థ ఆస్తి చోరీకి గురికాకుండా నివారించబడింది. జియం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. తరువాత ప్రశంసా పత్రం శ్రీలత ప్రదర్శించిన ధైర్యాన్ని, బాధ్యతాయుత ప్రవర్తనను గుర్తించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మంగళవారం నాడు తన కార్యాలయంలో ఆమెకు "ప్రశంసా పత్రం" అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సంస్థ పట్ల అంకితభావంతో పనిచేసే ఇలాంటి కార్మికులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. విధుల్లో అప్రమత్తంగా ఉండి సంస్థ ఆస్తులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా సింగరేణి ఆస్తులను కాపాడడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, పలువురు అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే (హెచ్-143) దూకుడు.. పోటీకి ఎవరూ సాటిరారు

**- ఇబ్రహీంపట్నంలో టీయూడబ్ల్యూజే నూతన నాయకత్వ ఎంపిక**




**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 31:-**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్‌లో టీయూడబ్ల్యూజే (హెచ్-143) నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం మంగళవారం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గాదం రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన నియోజకవర్గ తెంజు అధ్యక్షుడిగా వరికుప్పల అశోక్, జనరల్ సెక్రటరీగా మోలుగు శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త నాయకత్వానికి సమావేశం హర్షధ్వానాలతో అభినందనలు తెలిపింది. నాయకులు మాట్లాడుతూ, టీయూడబ్ల్యూజే (హెచ్-143) జర్నలిస్టుల హక్కుల సాధనలో ఎప్పటికీ ముందుండే యూనియన్‌గా నిలిచిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర కాలం నుంచి రంగారెడ్డి జిల్లాలో యూనియన్ ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. పోరాటపటిమతో ప్రభుత్వాల నుంచి జర్నలిస్టుల సంక్షేమానికి అనేక ప్రయోజనాలు సాధించామని వివరించారు. జీఓ-250పై నిర్వహించిన రాష్ట్రవ్యాప్త ఆందోళనలతో ప్రభుత్వం వెనక్కి తగ్గిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, ఐక్యతే తమ బలం అని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో మెజారిటీ జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే సభ్యులేనని, యూనియన్‌కు సాటి ఎవరూ లేరని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్య వచ్చినా తక్షణమే స్పందించే బాధ్యతాయుత నాయకత్వం తమదేనని, సేవా దృక్పథంతో పని చేసే వారికి మాత్రమే యూనియన్‌లో స్థానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్టులు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది



**హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల :**మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ .రాధాకృష్ణ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏ.ఐ.టి.యు.సి) యూనియన్ తో 16 వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జియం ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణపూర్ సెక్రటరీ అక్బర్ అలీ, మరియు ఏ.ఐ.టి.యు.సి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో జియం ఎన్. రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు. ఈ సందర్భంగా జియం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసింది గా సంబంధిత అధికారులను ఆదేశించారు, ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె కె ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, కె.కె గ్రూప్ ఏజెంట్ రాం బాబు, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐ ఈ డి కిరణ్ కువ ార్, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం.సురేష్, డీజీమ్ వర్క్ షాప్ ఈ ఑ఎం దూప్ సింగ్, డి.వై.పి.ఎం సందీప్, సీని యర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, సివిల్ ఈ ఈ రాజు, ఏఐటియుసి మందమర్రి వైస్ ప్రెసిడెంట్ సుదర్శనం, ఏఐ టీయూసీ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, సీనియర్ అధి కారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**హైదరాబాద్, మార్చి 31:**రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు చట్టాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయకపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాలు చేయడం, అందులో ముఖ్యంగా తల్లిదండ్రుల రక్షణ, న్యాయవాదుల రక్షణ వంటి చట్టాలు చేయడం అభినందనీయమని, అయితే చాలా కాలంగా తాము అడుగుతున్న జర్నలిస్టుల రక్షణ చట్టం చేయకుండా విస్మరించడం, జర్నలిస్టుల పట్ల తీవ్ర వివక్ష చూపడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం తమ అనుబంధ యూనియన్ అయిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) చాలా కాలంగా పోరాడుతుందని, అదే విధంగా రాష్ట్రస్థాయిలో ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఇప్పటికే చత్తీస్ ఘడ్ లో జర్నలిస్టుల రక్షణకు చట్టం చేశారని, అదేవిధంగా మహారాష్ట్రలో ఇలాంటి చట్టం వచ్చిందని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో జర్నలిస్టుల రక్షణ కోసం ఇలాంటి చట్టాలు తీసుకురావడాని అధ్యయన కమిటీలు వేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని, జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలకంటే ఎక్కువ పోరాడిన జర్నలిస్టులను గత ప్రభుత్వం తీవ్ర వివక్షతో విస్మరించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం అవలంభించి వైఖరినే అవలంభిస్తున్నదని ఆయన విమర్శించారు. మొన్నటి రాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూపాయి కేటాయింపులు లేవు, ఇండ్ల స్థలాల్లేవు, పెన్షన్ లేదు, పత్రికలకు రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ లేవు, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులు లేవని అన్నారు. జర్నలిస్టులను వారి కుటుంబాలను పాలకులు పూర్తిగా విస్మరించడం సరైంది కాదని, ఇది ప్రభుత్వానికే మంచిది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వ వైఖరి పట్ల ఇతర ప్రధాన జర్నలిస్టు సంఘాలు కిమ్మనకపోవడం విచారకరమని అన్నారు. గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఏప్రిల్ 2 నుంచి భారీగా గ్రామసభలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 31:-** రంగారెడ్డి జిల్లా ప్రజా పాలన--ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ప్రజాభవన్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామసభలను రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరంగా తెలియజేయాలని అన్నారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలను సాధ్యమైనంతవరకు గ్రామసభల్లో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు జూన్ 2 నుంచి అందరికీ జీవన బీమా అమలు చేయనున్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మరో మూడు రోజులపాటు రాగి జావ అందిస్తున్న విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం గురించి వివరించాలన్నారు. గ్రామపంచాయతీలకు భారీగా నిధులు విడుదల చేస్తున్నామని, గ్రామాల వారీగా అందిన నిధుల వివరాలను గ్రామసభల్లో ప్రకటించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల ప్రచారంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖల సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమం అమలు పురోగతిని చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాలు, సేవా రంగాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్‌ఓ సంగీత, ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చాలి
## మున్సిపల్ కమీషనర్ కి నాయకుల వినతి




**చిలకలూరిపేట :**పట్టణములో ప్రతి సంవత్సరము మాదిరిగానే వేసవి కాలమును దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య, అఖిల భారత యువజన సమాఖ్య తరపున మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబుకు వినతి పత్రం నాయకులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణానికి ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుండి తరచుగా ఏదో ఒక పనిమీద ప్రజలు వస్తూంటారు. వేసవి తీవ్రత 44 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కావున కళామందిర్ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్, విశ్వనాథ్ సెంటర్, యన్.ఆర్.టి. సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలని తెలిపారు. ఈ విషయమై కమిషనర్ మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వారం వ్యవధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని నాయకులకు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్,అఖిల భారత యువజన సమాఖ్య పట్టణ కన్వీనర్ బి.రాంబాబు పాల్గొన్నారు.

# బాధితుడికి భరోసా, సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన సబితా ఇంద్రారెడ్డి



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 31:-**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మరోసారి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహాయక చర్యలు చేపట్టారు. జిహెచ్ఎంసి పరిధిలోని బాలాపూర్ 62వ డివిజన్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన బల్గూరి సురేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.20,000 చెక్కును ఆమె స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబంతో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, అవసరమైనప్పుడు ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయుక్తంగా మారుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జనరల్ సెక్రటరీ రాలబండి కుమార్ గౌడ్, బల్గూరి సురేష్, బర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించడం ద్వారా సబితా ఇంద్రారెడ్డి ప్రజల నమ్మకాన్ని మరింతగా సంపాదించుకుంటున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఇబ్రహీంపట్నంలో 99 రోజుల కార్యాచరణ వేగం
## పట్టణ శుభ్రత పన్నులపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి






**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 31:-**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక భాగంగా మంగళవారం పలు అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించ బడ్డాయి. పట్టణ అభివృద్ధి, ప్రజా ఆరోగ్య పరిరక్షణ, ఆదాయ వనరుల పెంపు లక్ష్యగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఇంటి వద్దనే వ్యర్థాల వర్గీకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు ఇది ఎంతో అవసరమని అధికారులు సూచించారు. అదే సమయంలో మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంపొం దించే దిశగా ఆస్తి పన్ను వసూళ్లు చేపట్టడంతో పాటు ట్రేడ్ లైసెన్స్‌ల పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన అధికారులు అక్కడి సదుపాయాలు, పారిశుద్ధ్యం, విద్యార్థుల పరిస్థితులను పరిశీలించారు. అలాగే డి ఆర్ సి సి సెంటర్ మరియు తడి వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను తనిఖీ చేసి, నిర్వహణ విధానాలపై సమీక్ష నిర్వహించారు.పట్టణ పరిశుభ్రతలో భాగంగా ప్రధాన రహదారులపై స్వీపింగ్ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు సెంట్రల్ పేరుకుపోయిన మురుగు, దుమ్మును తొలగించారు. అదనంగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణాన్ని కూడా పరిశీలించి, శుభ్రత ప్రమాణాలను మెరుగుపంచాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రత్యేక అధికారి శ్రీలేఖ, మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడమే లక్ష్యంగా 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# ఘనంగా రెజోనెన్స్ స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు



**హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల ( ప్రతినిధి) :** మండల కేంద్రంలోని రెజోనెన్స్ స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలను మంగళవారం స్థానిక మధు గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన డాన్స్ నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎస్ఐ ఎం వీరన్న అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక యుగంలో విద్యార్థులు చదువుతోపాటు టెక్నికల్ అంశాలపై కూడా పట్టు సాధించాలన్నారు. విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరవచ్చని అన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. అనంతరం రెజోనెన్స్ కరస్పాండెంట్ శిరంశెట్టి వెంకన్న మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు టెక్నికల్ స్కిల్స్ చాలా అవసరమని అన్నారు.తమ పాఠశాల విద్యార్థులకు టెక్నికల్ స్కిల్స్ ను అందించాలనే ఆలోచనలకు విద్యార్థుల ఉత్సాహం, తల్లిదండ్రుల ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు.విద్యార్థులు తాము నేర్చుకున్న టెక్నికల్ అంశాలచే ఏర్పాటు చేసిన రోబో స్ట్రోమ్ కు మంచి ఆదరణ లభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పాలబిందెల శ్రీనివాస్ మరియు దీకొండ మల్లికార్జున్,చామకూరి శ్రీనివాస్ మరియుఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధనల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి

– ఘనంగా 'యుఫోరియా – 2026' ముగింపు వేడుకలు
– ఇస్రో ఔట్రీచ్ యాక్టివిటీ హెడ్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్






**హైదరాబాద్, మార్చి 31:** ఆధునిక సాంకేతికతలు, అంతరిక్ష పరిశోధనల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోని దేశ ప్రగతికి తోడ్పడాలని ఇస్రో ఔట్రీచ్ యాక్టివిటీ హెడ్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. బర్కత్ పుర లోని అవంతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 'యుఫోరియా 2026' ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అవంతి విద్యా సంస్థల సావనీర్ ను విడుదల చేశారు. ఇస్రోలో ఉన్న అపారమైన అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. వివిధ రకాల ఉపగ్రహాలు, వాటి అనువర్తనాలను విద్యార్థులకు వివరించారు. హైదరాబాద్ లోని అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవం 'యుఫోరియా–2026' ముగింపు వేడుకలు మంగళవారం ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి అవంతి ఇన్స్టిట్యూట్స్ సెక్రటరీ డాక్టర్ ప్రియాంక స్వాగతోపన్యాసం చేశారు. విచ్చేసిన అతిథులకు, అధ్యాపకులకు, విద్యార్థులకు ఆమె సాదర స్వాగతం పలికారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన టీజీసీహెచ్ వైస్ చైర్మన్–2 ప్రొఫెసర్ ఎస్.కె. మహమూద్ ప్రసంగిస్తూ.. మానవ పరిణామ క్రమం గురించి, అలాగే ఆధునిక అభివృద్ధిలో ఎనర్జీ ట్రాన్స్ఫర్మేషన్ (శక్తి పరివర్తన) ప్రాముఖ్యతను వివరించారు. అవంతి ఇన్స్టిట్యూట్ తన నిరంతర పురోగతి మరియు అకడమిక్ నైపుణ్యంతో త్వరలోనే యూనివర్సిటీ హోదాను సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎస్ఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఓ.బి.వి. రమణయ్య మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణలు, రోబోటిక్స్ వంటి అధునాతన వ్యవస్థల రూపకల్పనలో గణితశాస్త్రం ఉదాహరణలతో సహా వివరించారు. ఉపయోగాలనుఅవంతి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఎం. శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో, నిలకడగా శ్రమించాలని సూచించారు.అనంతరం విచ్చేసిన అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. విద్యార్థుల్లో ఎంతో స్ఫూర్తిని, ఉత్సాహాన్ని నింపుతూ 'యుఫోరియా–2026' ముగి ంపు వేడుకలు జయప్రదంగా ముగిశాయి.కార్యక్రమంలో టీ జీ సీహెచ్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్, అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాస్ రావు, డాక్టర్ ప్రియాంక, ప్రొఫెసర్ ఓబివి రమణయ్య, డాక్టర్ వై. జయప్రద, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలూరు గ్రామాన్ని పర్యటించిన అధికారులు






**మహేశ్వరం హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ , మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుమ్మలూరుగ్రామపంచాయతీ పరిధిలో ప్రాజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధి కారి సుభాషిణి రెడ్డి, అడిషనల్ డీఆర్డీఓ గ్రామాన్ని పర్యటించారు, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన, గ్రామంలోని నర్సరీ, రహదారులు, టీకేపీ పనులు, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త వర్గీకరణ కేంద్రం, పిపివి, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పీహెచ్సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను సమగ్రంగా పరిశీలించారు,ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ గురించి అవగాహన కల్పించారు అనంతరం ఎంపీడీఓ , ఎమ్మార్వో , శ్రీష్కతి బిల్డింగ్ ,న్రేగ్స్ ఆఫీస్ నందు పెండింగ్ పనులు, సానిటేషన్ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు,ఈ పరిశీలనలో అడిషనల్ డీఆర్డీఓతో పాటు ఎంపీడీఓ శైలజా రెడ్డి, డీఎల్పీఓ శ్రీ సాంబి రెడ్డి, ఎంపీవో రవీందర్ రెడ్డి, ఏపీఓ పరిమళ, ఈసీ, టీఏలు ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, పంచాయతీ కార్యదర్శి, అలివేలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# 108 సేవలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి : నిర్వాణ అధికారి రాజబాబు



**మహేశ్వరం హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ , కందుకూరు :** కందుకూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ను జిల్లా అంబులెన్స్ నిర్వహణ అధికారి రాజబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ 108 సేవలు ప్రజలకు అందుబాటులో సరైన టైంలో వైద్యం అందిస్తున్నారా లేదా 108 అంబులెన్స్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఒక ప్రాణాన్ని నిలబెట్టడం ఎంతో ముఖ్యం అనేది 108 సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు, అలాగే సిబ్బ ది హాజరు వారి పనితీరు పరిశీలించారు, ఆక్సిజన్ సరఫరా విధానాన్ని పరిశీలించారు, మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అత్యవసర సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే స్పందించి పేషెంట్ వద్దకు చేరుకోవాలని సూచించారు సిబ్బంది కి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సురేందర్, షఫీ, పాల్గొన్నారు,

# పరీక్షల నిర్వహణ బాధ్యతల నుంచి తొలగింపు




**మహేశ్వరం హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ,మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రం లోని పదవ తరగతి పరీక్ష కేంద్రం మోడల్ స్కూల్ నందు చీఫ్ సూపరింట ండెంటుగా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఇ.గోపి 28.3.2026 రోజున గణితం పరీక్ష రోజు ఒక విద్యార్థి పరీక్ష హాల్లోకి ఫోన్ తీసుకెళ్లిన విషయం విద్యార్థి యొక్క ఫోన్ రింగ్ కావటం వలన గుర్తించి అతని నుంచి ఫోన్ తీసుకొని పోలీసు స్టేషనులో అప్పగించడం జరిగింది, పరీక్ష హాల్లోకి వెళ్ళే ముందు ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాల్సి వుంటుంది, పరీక్షల విధుల్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వలన ఈ సంఘటన జరిగిందని ధ్రువీకరించారు,అదే విధంగా ఇట్టి విషయాన్ని చీఫ్ సూపరింటెండెంట్ ఇ.గోపి, జిల్లా అధికారుల దృష్టికి తీసుకపోలేదని ప్రాథమిక విచారణలో తేలింది,ఇట్టి విషయం పత్రికల ద్వారా తెలుసుకున్న డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ పీవీ శ్రీహరి అతనిని పరీక్షల విధుల్లోంచి తొలగించి షోకాజ్ నోటీసులు జారీ చేయమని డిఈవో కి ఆదేశాలు జారీ చేశారు, ఇ.గోపి స్థానంలో సీనియర్ టీచర్ అంబిక చీఫ్ సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్నారు, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలానుసారం నోటీసుకి వివరణ అందిన తర్వాత విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి పత్రిక ప్రకటనలో తెలిపారు, ఇంటర్ పరీక్షల విధుల్లో సైతం నిర్లక్ష్యం వహించినందుకు ఇరవై రోజుల క్రితం విధుల్లో నుంచి తప్పించారు,

# అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా : మహేందర్ ముదిరాజ్





**మహేశ్వరం హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం :** మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్, ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ , గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, అలాగే గ్రామ పెద్దల సహకారంతో మహేశ్వరం గ్రామాన్ని పార్టీ అభివృద్ధి పనులు చురుగ్గా చేపడతానని, పార్టీ ని ముందుకు తీసుకెళ్తామని టిఆర్ఎస్ పార్టీ నాయకులను గ్రామంలో ప్రతి ఒక్కరిని పార్టీ కోసం పనిచేసే విధంగా చూస్తానని పార్టీ బలోపేతం చేయడమే నా లక్ష్యం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జూరాల రమేష్, వార్డ్ మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కర్రేళ్ల చంద్రయ్య, అంబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ నందం, శివగంగ మాజీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, పోల్కం బాలయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కృష్ణ, కడమోని ప్రభాకర్, గ్రామ శాఖ నాయకులు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు,

# ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు సమయం లేకపోతే.. దీన్ని చేసి తీసుకోండి.. 5 నిమిషాల్లోనే అయిపోతుంది



భారతీయుల ఉదయాలు సాధారణంగా ప్రశాంతంగా ఉండవు. బ్యాగులు సిద్ధం చేయడం, త్వరగా స్నానం ముగించడం, ఏదో ఒకటి తిని బయటకు వెళ్లే హడావుడిలో బ్రేక్‌ఫాస్ట్ మొదట ముగిసిపోతుంది. నిలబడి టోస్ట్ తినడం, టీతో బిస్కెట్ తీసుకోవడం లేదా పూర్తిగా బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం సాధారణంగా మారింది. ఫలితంగా ఆఫీసుకు వెళ్లేలోపే ఆకలి వేధిస్తుంది. ఇక ఈ సమస్యకు ఓట్స్–బనానా స్మూతీ సరైన పరిష్కారంగా నిలుస్తోందని చెప్పవచ్చు. ఈ స్మూతీ తయారు చేయడానికి కేవలం ఐదు నిమిషాలు సరిపోతాయి. బాటిల్‌లో తీసుకెళ్లడానికి సులభం, రుచికరంగా ఉండటమే కాకుండా ప్రోటీన్, ఫైబర్, శక్తిని సమృద్ధిగా అందిస్తుంది. మధ్యాహ్నం వరకు ఆకలి లేకుండా ఉంచే సామర్థ్యం దీని ప్రత్యేకత. ఓట్స్, అరటిపండు కలయిక పోషకపరంగా చాలా సమతుల్యంగా ఉంటుంది. ఓట్స్‌లో ఉండే బీటా–గ్లూకాన్ అనే ఫైబర్ శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తూ ఎక్కువసేపు తృప్తిని ఇస్తుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఓట్స్‌లో మంచి స్థాయిలో ప్రోటీన్ కూడా ఉంటుంది.శక్తిని, పోషకాలను ఇచ్చే అరటి పండు..అలాగే అరటిపండు సహజమైన తీపిని అందించడమే కాకుండా పొటాషియం, త్వరగా శక్తినిచ్చే కార్బోహైడ్రేట్స్‌ను అందిస్తుంది. బాగా పండిన అరటిపండును వాడితే స్మూతీ మరింత రుచిగా ఉంటుంది. ఫ్రీజ్ చేసిన అరటిపండు స్మూతీకి క్రీమీ టెక్స్చర్ ఇస్తుంది. ఈ స్మూతీని మరింత పోషకవంతంగా చేయాలంటే ప్రోటీన్ మూలాలను జోడించడం అవసరం. పెరుగు లేదా గ్రీక్ యోగర్ట్ మంచి ఎంపిక. ఇవి శరీరానికి అవసరమైన ప్రోటీన్‌తో పాటు జీర్ణక్రియకు కూడా మేలు చేస్తాయి. పీనట్ బటర్ కూడా ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తూ తృప్తిని పెంచుతుంది. పాలు కూడా ఈ స్మూతీలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. సాధారణ పాలు లేదా సోయా పాలు ప్రోటీన్‌ను అందిస్తాయి. వ్యాయామం చేసే వారు వేప్రోటీన్ పౌడర్ కలిపితే మరింత ప్రోటీన్ పొందవ చ్చు.తయారీ ఇలా..స్మూతీ తయారీ విధానం చాలా సులభం. అరటిపండు, ఓట్స్, పెరుగు, పాలు, పీనట్ బటర్, తేనె లేదా బెల్లం పొడి, వెనిల్లా ఎసెన్స్, కొద్దిగా దాల్చిన చెక్క పొడిని తీసుకొని బ్లెండర్‌లో వేసి బాగా మిక్స్ చేయాలి. అవసరమైతే పాలు కొద్దిగా జోడించి గట్టితనం సర్దుబాటు చేసుకోవచ్చు. ఇక ఓట్స్‌ను ముందుగా కొద్దిసేపు నానబెట్టడం వల్ల స్మూతీ మరింత మృదువుగా తయారవుతుంది. రాత్రే పాలు లేదా పెరుగులో నానబెట్టి ఫ్రిజ్‌లో ఉంచితే ఉదయం త్వరగా తయారు చేసుకోవచ్చు. అంతేకాకుండా ఈ స్మూతీకి పలు వేరియేషన్లు కూడా ఉన్నాయి.ఫ్లేవర్లలోనూ తయారీ..కోకో పౌడర్ కలిపితే చాక్లెట్ ఫ్లేవర్ వస్తుంది. మామిడి ముక్కలు జోడిస్తే మామిడి లస్సీ తరహా రుచిని ఇస్తుంది. చియా సీడ్స్ లేదా సన్‌ఫ్లవర్ సీడ్స్ కలిపితే అదనపు పోషకాలు పొందవచ్చు. డైరీ ఉత్పత్తులు తీసుకోనివారు కొబ్బరి లేదా సోయా యోగర్ట్, ఓట్స్ లేదా సోయా పాలను ఉపయోగించి డైరీ–ఫ్రీ స్మూతీ తయారు చేసుకోవచ్చు. ఇది తేలికగా ఉండి రుచికరంగా ఉంటుంది. ఈ ఓట్స్–బనానా స్మూతీ వేగవంతమైన జీవనశైలిలో కూడా ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్‌కు సరైన పరిష్కారం. తక్కువ సమయంలో సులభంగా తయారయ్యే ఈ పానీయం శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తూ రోజును శక్తివంతంగా ప్రారంభించేందుకు సహాయపడుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# బెంగళూరులో దారుణం.. తెలంగాణకు చెందిన దంపతుల ఆత్మహత్య

**బెంగళూరు:** కర్ణాటక రాజధాని బెంగళూరులో విషాదం జరిగింది. తెలంగాణకు చెందిన యువ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముందుగా భర్త గదిలో ఆత్మహత్య చేసుకోగా, ఇది తెలిసిన భార్య వెంటనే బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని సిద్ధిపేట ప్రాంతానికి చెందిన భానుచందర్ రెడ్డి (32), అతడి భార్య బీబీ షాజియా సిరాజ్ (31) ఇద్దరూ కలిసి బెంగళూరులోని కోతనూర్ ఏరియాలోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. వీరిద్దరూ వృత్తిపరంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే. వీరి పెళ్లై తొమ్మిది సంవత్సరాలు అవుతోంది. మొదట ఇద్దరూ లివ్ ఇన్ రిలేషన్‌లో ఉండి, ఆ తర్వాత కొంతకాలానికి పెళ్లి చేసుకున్నారు. అయితే, పెళ్లైనప్పటి నుంచి వీరిద్దరి మధ్యా విబేధాలు తలెత్తాయి. దీంతో తరచూ గొడవపడేవారు. ఈ క్రమంలో సోమవారం భానుచందర్ రెడ్డి తన గదిలోపల తలుపు పెట్టుకుని, ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య సాజియా సిరాజ్ ఎంత పిలిచినా లోపలి నుంచి స్పందన రాలేదు. దీంతో ఆమె సెక్యూరిటీతోపాటు చుట్టుపక్కల వాళ్లను పిలిచింది. వారు వచ్చి తలుపు బద్దలుకొట్టి చూసేసరికి భానుచందర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది చూసి దిగ్భ్రాంతికి గురైన భార్య సాజియా వెంటనే అదే అపార్ట్‌మెంట్ 17వ అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె అక్కడికక్కడే మరణించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు జరుపుతున్నారు. వీరి మృతికి వైవాహిక కలహాలతోపాటు భాను చందర్ రెడ్డి అనారోగ్యం కూడా ఒక కారణం అయ్యుండొచ్చని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. పూర్తి విచారణ అనంతరం అసలు విషయాలు తెలిసే అవకాశం ఉంది.



# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు



**హుజూరాబాద్ :** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశా రు. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జా తర వద్ద జరిగిన గొడవకు సంబంధించిన కేసు లో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్‌లోని సీఐడీ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని నోటీ సులిచ్చారు. బీఎన్ఎస్-ఎస్ సెక్షన్ 35(3) ప్రకా రం ఈ నోటీసులు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర వద్ద జరిగిన గొడవలో కరీం నగర్ కమిషనర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశా రని అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో న మోదైన క్రైం.నం. 30/2026 కేసును రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐడీకి అప్పగించింది. ఈ క్రమ ంలో ఈ కేసు సీఐడీ దర్యాప్తు ప్రారం భించింది. ఇందులో భాగంగానే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులిచ్చింది. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పోలీ సులను అడ్డుకోవడంతో పాటు, రహదారిపై అనధికారికంగా గుమిగూడి ట్రాఫిక్‌కు అం తరాయం తెలిపారు.

# కల్తీసారా తాగొద్దంటే బద్నాం చేస్తారా.. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్



**హైదరాబాద్, మార్చి 31:** తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబా ద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లా డుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు. ఇపప్సారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా సినీతారలపై అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీతారలు కూడా టెస్ట్ చేయించుకోవాలని ఆ యన సూచించారు. వారిపైనే అధికంగా డ్రగ్స్ ర్యూమర్స్ ఉన్నాయని గుర్తుచేశారు. కానీ రాజకీయ నాయకులపై
ఈ పుకార్లు తక్కు వేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించు కోవాలంటూ సినీనటులకు సూచి ంచారు.

# పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు కృష్ణా జలాలే శరణ్యం


## : నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్ :** సాగునీటి రంగంలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్. కేసీఆర్ నాయకత్వంలో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. తెలంగాణ నీటిని ఆంధ్రాకు వదిలిపెట్టి రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటున్నాడని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో తాత్కాలిక ఒప్పందంలో కృష్ణా జలాల్లో కేంద్రం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రా వ్యవహరిస్తున్నది. రాష్ట్ర వార్తలుఎలాంటి ఇండెంట్లు లేకుండా ఆంధ్రాకు నీటిని తరలిస్తున్నా తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని మండిపడ్డారు. గత రెండేళ్లలో ఏపీ అతి ఎక్కువగా నీళ్లను తరలిస్తే, తెలంగాణ అతి తక్కువగా వాడుకున్నది. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుకు ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. నల్లగొండ, పాలమూరు జిల్లాలో పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నాయి. నోటికాడికి వచ్చే బుక్క నేలపాలవుతుంది. రైతుల కష్టార్జితం నాశనం అవుతుం ది.సర్కార్ నడుపుతున్నారా సర్కస్ నడుపుతారా ? అని ప్రశ్ని ంచారు. కేంద్రం పరిధిలో ఉన్న కేఆర్ఎంబీ తెలంగాణకు చేస్తున్న అన్యాయం గురించి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కనాడు కూడా ఎందుకు ప్రశ్నించరు తెలంగాణకు సాగునీటిలో జరుగుతున్న అన్యాయం మీద ఒక్కనాడు ఎందుకు అడగరన్నారు. ఏపీ ప్రభుత్వం ఇంటర్ బేసిన్ ట్రాన్స్‌ఫర్ కు వ్యతిరేకంగా కృష్ణా బేసిన్ లో లేని హంద్రి నీవా, పెన్నా బేసిన్ , గాలేరు నగరి కి తరలిస్తున్నది. ఇప్పుడు బనకచర్లతో ముందుకు గోదావరి జలాలు కృష్ణాకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఏడాది దాదాపు 45 రోజులు ఆలస్యంగా ఎత్తిపోతల పంపులు ప్రారంభించారన్నారు. ఈ ఏడాది అత్యధికంగా కృష్ణా నదికి వరదలు వచ్చాయి . సాగునీరు ఎత్తిపోసుకోకపోవడమే కాకుండా.. ఏపీ జలదోపిడీని నిరోధించలేక పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాల ముందే హెచ్చరించినా ఈ ప్రభుత్వం మేలు కోలేదు. సాగునీటి దోపిడీని అడ్డుకోకుండా ఇప్పుడు పంటలు ఎండిపోయేటప్పుడు శ్రీశైలం వద్ద తీరిగ్గా ధర్నా చేస్తున్నారని అన్నారు. నీళ్లు మలుపుకునుడు చేతగాక, వెళ్లిపోయిన నీళ్ల కోసం శ్రీశైలం డ్యాం వద్ద ధర్నా చేస్తున్నారు. మీకు దమ్ముంటే, మీకు ప్రజలు, రైతుల ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే, మీకు పదవీలాలస లేకుంటే మిగిలిపోయిన పాలమూరు పనులు చేపట్టాలని రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని సవాల్ విసిరారు. కేఎల్ఐ ఎత్తిపోతలను సక్రమంగా వాడితే 5 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. రిపేరులో ఉన్న రెండు పంపుల పెట్టారు.

# సర్పదాహం తీర్చిన వైనం ఆలయంలో అద్భుతం..

**రాజన్న సిరిసిల్ల ,వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడలో వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో గత కొన్ని రోజు లుగా చోటు చేసుకుంటున్న పరిణామాలు భక్తు లను, ఆలయ సిబ్బందిని ఉలిక్కిపడేలా చేసు ్తన్నాయి. శివుని ఆభరణంగా పూజలందుకునే నాగుపాములు సాక్షాత్తూ ఆ రాజన్న ఆలయ ప్రాంగణంలోనే వరుసగా ప్రత్యక్షం కావడంతో అటు ఆధ్యాత్మికత, ఇటు భయాందోళనలు కలగలిసిన వాతావరణం నెలకొంది. నిర్మాణ ప్రాంతంలో భారీ నాగుపాము కలకలందక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం ఒక భారీ నాగుపాము ప్రత్యక్షమైంది. సుమారు 7 అడుగుల పొడవున్న ఈ సర్పం నిర్మాణ సామాగ్రి మధ్యలో తిరుగుతుండటాన్ని గమనించిన కార్మికులు, భద్రతా సిబ్బంది ఒక్కసారిగా పరుగులు తీశారు. ఆలయ పరిసరాల్లో ఎస్పీఎఫ్ సిబ్బంది విధుల్లో ఉన్న సమయంలోనే ఈ సంఘటన జరగడంతో అక్కడ కాసేపు గందరగోళం నెలకొంది. స్నేక్ క్యాచర్ సాహసం.. దాహార్తి తీర్చిన వైనంవిషయం తెలుసుకున్న వెంటనే స్థానిక స్నేక్ క్యాచర్ జగదీష్ అక్కడికి చేరుకున్నారు. అత్యంత చాకచక్యంగా ఆ 7 అడుగుల భారీ నాగుపామును పట్టుకుని సురక్షిత ప్రాంతానికి తరలించారు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ప్రస్తుతం ఎండలు మండిపోతుండటంతో, ఆ పాము దప్పికతో అల్లాడిపోతుండటాన్ని జగదీష్ గమనించారు. మానవత్వంతో ఆయన ఆ పాముకు



నీళ్లు తాగించి, దాని దప్పిక తీర్చారు. అనంతరం ఆ నాగుపామును జనసంచారం లేని అటవీ మైదాన ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టారు. వణికిపోతున్న ఆలయ ఉద్యోగులుకేవలం నూతన నిర్మాణ ప్రాంతంలోనే కాకుండా, యాత్రికులు బస చేసే ధర్మశాలలు, ఇతర కార్యాలయాల వద్ద కూడా తరచూ పాములు కనిపిస్తుండటం సిబ్బందిని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. "ఏ క్షణంలో ఎక్కడి నుండి పాము వస్తుందో తెలియడం లేదు.

# జోరుగా కల్తీ వంట నూనె దందా.. భోజన ప్రియుల్లో ఆందోళన

**హైదరాబాద్, మార్చి 31:** హైదరాబాద్‌లో కల్తీ వంట నూనె దందా తీవ్ర కలకలం రేపుతోంది. హైటెక్ సిటీలో కల్తీ వంట నూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న సమాచారం వెలుగులోకి వచ్చింది. హోటళ్లలో వాడిన వంటనూనెను కిలోకు రూ.20కు సేకరిస్తున్న ముఠా... దాన్ని వీధి వ్యాపారులకు రూ.70కు అమ్ముతున్నట్లు బయటపడింది. లాభాల కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ముఠా గుట్టు బయటపడింది. నాచారం ప్రాంతంలో శుద్ధి పేరుతో మళ్లీ ప్యాకెట్లలో నింపుతూ దందా చేస్తోంది ముఠా. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన మాదాపూర్ పోలీసులు... కల్తీ నూనె సేకరిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేశారు. మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోని రెస్టారెంట్ల నుంచి వాడిన నూనెను



సేకరించి.. కర్ణాటక రిజిస్ట్రేషన్ ఆటోలో వందల లీటర్లు తరలిస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు 20 డబ్బాల్లో కల్తీ నూనెను గుర్తించారు. నిందితులు పత్రాలు చూపించలేక తప్పించుకునే ప్రయత్నం చేశారు. చివరకు వీధి వ్యాపారులకు కల్తీ వంట నూనెను అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు



**కరీంనగర్, మార్చి 31:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా హుజు రాబాద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హుజురాబాద్‌లో నమోదైన కేసును ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేసింది. ఈ కేసుపై సీఐడీ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగానే బీఆ ర్ఎస్ ఎమ్మెల్యేకు నోటీసులు ఇచ్చిన సీఐడీ.. ఏప్రిల్ 4న హైదరాబాద్ లక్డీకాపూల్‌లో ఉన్న సీఐడీ కార్యా లయంలో విచారణకు హాజరుకావాల్సిందిగా స్పష్టంగా పేర్కొంది.

# ఇంటర్ మూల్యాంకనం పూర్తి, ఫలితాల డేట్ ఫిక్స్ ఏపీ.. తెలంగాణలో

**హైదరాబాద్:** ఇంటర్ ఫలితాల పై బిగ్ అప్డేట్. ఇంటర్ ఫలితాలను గతం కంటే వేగంగా.. ఈ సారి ముందుగానే వెల్లడించేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే నిర్దేశించిన గడువు మేరకు పరీక్షా పత్రాల వాల్యుయేషన్ పూర్తి చేసారు. ఫలితాల క్రోడీకరణ పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఫలితాల విడుదలకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేస్తుంది. ఇందుకు సంబంధించి ఏపీ, తెలంగాణ లో ఇంటర్ ఫలితాల విడుదల తేదీల పైన ఒక నిర్ణయానికి వచ్చారు.
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ ఫలితాల విడుదల ముహూర్తం పైన స్పష్టత వచ్చింది. ఇప్పటికే తెలంగాణలో పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. ఏప్రిల్ రెండో వారంలో ఇంటర్ ఫలితాలు విడుదల



చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 8, 10, 12 తేదీల్లో ఏదో ఒక రోజున ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది. ఆయా తేదీల్లో ఫలితాల వెల్లడికి ప్రభుత్వ అనుమతి కోరారు. నిజానికి, తొలుత ఏప్రిల్ 6న ఫలితాలు విడుదల చేయాలని అధికారులు భావించారు. అయితే, వాల్యుయేషన్ పూర్తి చేయటంతో పాటుగా ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పూర్తిగా సమాయత్తం అయిన తరువాత రెండో వారంలో ఫలితాల వెల్లడి దిశగా నిర్ణయం తీసు కున్నారు. ఇక, ఏపీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్చి 21 నుంచి మూల్యాంకనం మొదలైంది. ఈ మూల్యాంకనం ప్రక్రియ ఏప్రిల్ 14లోగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఏపీలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ 21వ తేదీ లోగా ప్రకటించాలనే ఆలోచనతో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మూల్యాంకనం కేంద్రాల్లో ఒక్కో లెక్చరర్‌కు ఉదయం 15, మధ్యాహ్నం 15 జవాబు పత్రాలను మూల్యాంకనానికి ఇస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి తిరిగి జూనియర్ కాలేజీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మే 31 నాటికే సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను కూడా పూర్తి చేయాలని ఈ రెండు రాష్ట్రాల బోర్డులు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రెండు రాష్ట్రాల ఇంటర్ బోర్డు అధికారులు ఫలితాల ప్రకటనలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఈమేరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సింగిల్ సబ్జెక్టు ఫెయిలైన వారితోపాటు ఒక్కో సబ్జెక్టులో కొన్ని జవాబుపత్రాలను ర్యాండమ్‌గా రీ-వెరిఫికేషన్ చేయించనున్నారు. ఆ తర్వాత సీజీజీలో ట్రయల్స్ నిర్వహించి అంతా సవ్యంగా ఉంటేనే ఫలితాలు విడుదల చేస్తారు. ఇక ఇంటర్మీడియట్ 2026-27 విద్యాసంవత్సరం జూన్ 1 నుంచి ప్రారంభంకానుంది. ఈ విద్యా సంవత్సరంలో కాలేజీలకు మొత్తం 224 పనిదినాలు ఉండనున్నాయి.

# హైదరాబాద్‌లో దివంగత మాజీ సీఎం జయలలిత భవనం సీజ్

**హైదరాబాద్:** హైదరాబాద్ లో ఉన్న తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన భవనాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీజ్ చేశారు. హైదరాబాద్లోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జయలలిత భవనానికి 2017 నుంచి ఆస్తిపన్ను చెల్లించలేదని అధికారులు సీజ్ చేశారు. యూసఫ్ గూడా జిహెచ్ఎంసి సర్కిల్ 38 పరిధిలో ఉన్న ఈ భవనానికి 2017 నుంచి ఆస్తి పన్ను బకాయిలు పెండింగ్లో ఉన్నాయి. హైదరాబాద్ లో జయలలిత భవనాన్ని సీజ్ చేసిన జీహెచ్ఎంసీ
ఈ కారణంగా బకాయిల వసూళ్లలో భాగంగా, బకాయిలు చెల్లించని వారి భవనాలను సీజ్ చేస్తున్నట్టు తెలిపిన అధికారులు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన భవనాన్ని కూడా సీజ్ చేశారు. నేడు దీనికి సంబంధించిన సీజింగ్ ప్రక్రియ కొనసాగింది. జయలలిత పేరుతో రిజిస్టర్ అయిన ఈ జి ప్లస్ ఫోర్ భవనం ఇంటి నెంబర్ ( పి టి ఐ ఎన్ నెంబర్ 1100 833 474.ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలని నోటీసులుఈ ఆస్తికి సంబంధించి 2017 నుంచి ఆస్తి పన్ను చెల్లించకపోవడంతో వన్ టైం సెటిల్మెంట్ కింద రాయితీ ఇస్తావన్నారు. రాయితీ పోగా 82 లక్షల 9182 రూపాయల బకాయిలు ఉన్నాయని, వాటిని చెల్లించాలని జిహెచ్ఎంసి అధికారులు సూచించారు. ఇప్పటివరకు పన్ను చెల్లించక పోవడంతో, నోటీసులు జారీ చేసినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడంతో అధికా రులు భవనాన్ని సీజ్ చేశారు.
బకాయిలు చెల్లించని జయలలిత బంధువులుగతంలో వాణిజ్య భవనంగా పన్ను విధించిన ఈ ప్రాపర్టీని 2017 నుంచి నివాస




అవసరాలకు వాడుకుంటున్నాం అని దీనిని రెసిడెన్షియల్ గా మార్చాలని జయలలిత మేనల్లుడు చెన్నైకి చెందిన దీపక్ జయ కుమార్ గతంలో జిహెచ్ఎంసి అధికారులను కోరారు. అయితే ఈ సంవత్సరం ఫిబ్రవరిలో డిప్యూటీ కమిషనర్ బకాయిలు చెల్లించాలని నోటీస్ లు ఇచ్చారు. అయినప్పటికీ ఇప్పటివరకు బకాయిలు చెల్లించలేదు.
ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలో వన్ టైం సెటిల్మెంట్ అమలు చేస్తున్నారు. ఈ పథకానికి మార్చి 31వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి మళ్లీ నిబంధనలు మారుతాయి. అప్పటినుంచి ఆస్తి పన్ను కట్టని వారు ఆస్తి పన్ను పైన వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది.
బకాయిలు చెల్లించని వారి ఆస్తులు సీజ్
ఈరోజే ఆస్తి పన్ను చెల్లింపు కి చివరి రోజు కావడంతో ఎవరైతే బకాయిలు చెల్లించలేదో వారి ఆస్తులను సీజ్ చేస్తున్నారు. ప్రజలు తమ ఆస్తి పన్నును జిహెచ్ఎంసి వెబ్సైట్, మై క్యూర్ యాప్, మీసేవ కేంద్రాలు లేదా జిహెచ్ఎంసి సిబ్బంది ద్వారా డిజిటల్
పద్ధతిలో చెల్లించాలని
అధికారులు సూచిస్తున్నారు.

# కూకట్‌పల్లిలో దారుణం.. కన్న తల్లే..



**హైదరాబాద్, మార్చి 31:** కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపేసింది. ఆ తరువాత తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సదరు మహిళ తన ఇద్దరు పిల్లలు కార్తీక్ (12), కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది.
కుటుంబ తగాదాల కారణంగా భర్త ప్రవీణ్ దూరంగా ఉంటున్నాడు. అయితే, ఇటీవలే అతను రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ.. తన ఇద్దరు కొడుకులను చంపేసింది. ఆ తరువాత తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు.. కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లి ఇంతటి దారుణానికి పాల్పడటానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# తుంగభద్ర డ్యామ్ గేట్ల పనులను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి, మార్చి 31:** తుంగభద్ర డ్యామ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గేట్లను మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఈరోజు(మంగళవారం) పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ సైట్ నుంచి సీఎం చంద్రబాబుకు మంత్రి ఫోన్ చేశారు. డ్యాం సైట్ నుంచే కొత్త గేట్లు అమర్చేందుకు జరుగుతున్న పనులను సీఎంకు ఆర్థిక మంత్రి వివరించారు. గేట్ల బిగింపు ప్రక్రియ పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని మంత్రి పయ్యావులను సీఎం అడిగారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి తుంగభద్ర గేట్ల బిగింపు పనులు పూర్తి కానున్నట్టు మంత్రి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో కర్ణాటక ప్రభుత్వం కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని సీఎంకు పయ్యావుల కేశవ్ వివరించారు. గేట్ల బిగింపు పనులు పూర్తైతే కర్నూలు, అనంతపురం జిల్లాకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. సీమ జిల్లాలకు మేలు



కలిగేలా తుంగభద్ర గేట్ల బిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించినందుకు సీఎంకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదాలు తెలిపారు. తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోతే కళ్లలో నీళ్లు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. డ్యామ్ వద్ద నుంచి మీడి యాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడాలని ఆదేశించారని తెలిపారు. గేట్లు మొత్తం తుప్పుపట్టాయని.. చేత్తో ముట్టుకుంటే విరిగిపోతున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటం కోసం కొత్త గేట్లను అమర్చేందుకు గో ఆల్ అవుట్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్లాలని సూచించారన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఉన్నంత పొడవు దేశంలో మరో ప్రాజెక్టుకు లేవన్నారు. ఒక్క సీజన్‌లో రైతుల ప్రయోజనాల కోసం ఇప్పటికే 18 కొత్త గేట్లు అమర్చామని చెప్పారు. భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు.. కర్ణాటకకు వచ్చి సీఎం సిద్ధరామయ్యతో కాలువ ఆధునీకరణపై చర్చలు జరిపారన్నారు. రైతుల ప్రయోజనాలు శాశ్వతమని.. అందుకే తుంగభద్ర డ్యామ్ గేట్లతో పాటు చైన్‌లను మార్చు తున్నామని చెప్పారు. ఇప్పటికే 18 గేట్లను అమర్చామని.. మొత్తం 33 గేట్లను అమర్చి కాలువ మీద ఉండే రైతులకు నమ్మకం కలిగిస్తామని అన్నారు.

# సిమెంట్- స్టీల్ ధరలు భారీగా పెంపు, ఇక నుంచి

**అమరావతి, మార్చి 31:** ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి చేదు వార్త. నిర్మాణ రంగ సామాగ్రి ధరలు భారీగా పెంచే ందుకు రంగం సిద్ధమైంది. పశ్చిమా సియాలో కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ జ్వాలలు ఇప్పుడు నిర్మాణ రంగాన్ని తాకను న్నాయి. సిమెంట్.. స్టీల్ ధరలు భారీగా పెంచేం దుకు కంపెనీలు సిద్ధం అయ్యాయి. కొత్త ఆర్థిక సంవత్సరం వేళ అధికారిక ప్రకటన చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నిర్ణయం ఇప్పుడు సామాన్యులకు భారంగా మారనుంది.సిమెంట్.. స్టీల్ ధరలు భారీగా పెంచేందుకు రంగం సిద్ధం చేసారు. అధికారిక ప్రకటన మాత్రమే మిగిలి ఉంది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనితో ఏపీ, తెలంగాణలో సిమెంట్ బస్తా ధర రూ.50 పెరగనున్నట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఈ ధరల పెరుగుదల వచ్చే వారం నుంచే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో సిమెంట్ బస్తా ధర రూ.280-320 మధ్య ఉండగా, ఈ పెంపుదల తర్వాత రూ.320-370కి చేరనుంది. సిమెంట్



కంపెనీలు ఉపయోగించే పెట్రోలియం కోక్ ధర 130 డాలర్ల నుంచి 165 డాలర్లకు చేరడం, ఇండస్ట్రియల్ డీజిల్ రేటు రూ.23.75 పెరగడం వంటి కారణాల వల్ల ఈ ధరల పెరుగుదల చోటుచేసుకుంది.యుద్ధ ప్రభా వంతో ధరల పెంపుఅదే విధంగా స్టీల్ ధరలు భారీ పెరుగుతున్నాయి. స్టీల్ టన్ను రూ 2 వేల వరకు పెరిగే ఛాన్స్ ఉంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు మరియు ఇంధన ధరలు ఆకాశాన్నంటుతు ండటంతో, దేశీయంగా సిమెంట్ ధరలు పెంచాల్సి వస్తుందని కంపెనీ లు చెబుతున్నాయి. గత 15 రోజుల్లోనే అంత ర్జాతీయ మార్కెట్లో ముడి మోపింది.

# రాష్ట్ర ప్రజల శాశ్వత రాజధానిగా అమరావతి: టీడీపీ ఎంపీలు

**న్యూఢిల్లీ, మార్చి 31:** రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. సోమవారం న్యూఢిల్లీలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి



వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు.వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు క్లారిటీ లేదని విమర్శి ంచారు. ఎక్కడ ఏం మాట్లాడతారో వారికే తెలియదని మండిపడ్డారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబె ట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్ ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు.లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. రాష్ట్రానికి అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పల నాయుడు వివరించారు.అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు.


# ధైర్యంగా ఉండండి.. అండగా ఉంటాం.. చల్లపల్లి బాధితులతో మంత్రి

**అమరావతి, మార్చి 31:** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో బాణసంచా ప్రమాద బాధితులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలవడం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని డాక్టర్లకు సూచించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు మంత్రి హామీ ఇచ్చారు.దీపావళి సమయంలో అక్రమ వ్యాపారం చేసిన వారి వద్ద స్వాధీనం చేసుకున్న టపాసులను తరలిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని మంత్రి తెలిపారు.




ముగ్గురు కూడా వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందుతోందన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# ప్రబలిన డయేరియా.. వారం రోజులు మాంసం విక్రయాలపై నిషేధం



**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 31:** నందిగామ మున్సిపాలిటీ పరిధిలో వారం రోజుల పాటు మాంసం విక్రయాలు నిలిచిపోనున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతుండటంతో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధించారు. నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అన్ని హోటల్స్, చికెన్ షాపులు, కర్రీ పాయింట్లలో మాంసం విక్రయాలపై నిషేధం విధించారు. కోడి, మేక, గొర్రె, చేపల అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ఏప్రిల్ 8 వరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ అధికారులు స్పష్టం చేశారు. నందిగామలో డయేరియా కారణంగా జ్వరాలు, విరేచనాలతో చాలా మంది ఆస్పత్రిలో చేరారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఈ టోల్ ప్లాజాల్లో ఫీజుల తగ్గింపు కొత్త ధరలు, వీటికే వర్తింపు


**అమరావతి, మార్చి 31:** టోల్ ప్లాజా ఫీజుల్లో తెలుగు రాష్ట్రాల ప్రయాణీకులకు ఊరట లభించింది. పలు టోల్ ప్లాజాల్లో ఫీజులను తగ్గిస్తూ నిర్ణయం తీసు కున్నారు. కోల్ కతా - చెన్నై హైవే పై గుంటూరు జిల్లా ఖాజా వద్ద ఉన్న టోల్ ప్లాజాలో ఈ అర్ధరాత్రి నుంచి ఫీజులు తగ్గనున్నాయి. కాజా నుంచి చిన్నవుట్‌పల్లి వరకు నిర్మించిన బైపాస్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావటంతో ఈ టోల్ ప్లాజాలో ఫీజులు తగ్గిస్తు న్నారు. ఈ మేరకు తాజా అధికారులు నిర్ణయం తీసుకున్నారు.టోల్ ప్లాజా ఫీజుల విషయంలో తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు రాష్ట్రాల ప్రజలకు వెసులుబాటుగా మారనుంది. కాజా నుంచి పెదవుట్‌పల్లి బైపాస్ పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. దీంతో, కాజా టోల్ ప్లాజా ఫీజు తగ్గించారు. బైపాస్ లో వెంకటపాలెం వద్ద ఉన్న టోల్ ప్లాజాకు కాజా టోల్ ప్లాజాకు మధ్య దూరం 15 కిలో మీటర్లు మాత్రమే ఉంది. అదే విధంగా గుంటూరు - ఏలూరు మధ్య రాకపోకలు సాగించే వాహనాలు బైపాస్ లో వెళుతున్నాయి. అయితే, గుంటూరు - విజయవాడ మధ్య రాకపోకలు సాగించే వాహనాలు కాజా టోల్ ప్లాజా దాటిన తరువాత తాడేపల్లి, వారధి మీదుగా వాహనాలు వెళ్తాయి. ఇందులో కాజా టోల్ ప్లాజా దాటాక మంగళగిరి, తాడేపల్లి, వారధి ఈ మార్గం మొత్తం ఇక పై చీస పరిధిలోకి రాదు. దీంతో.. ఈ మార్గంలో టోల్ పనులు చేయకూడదు. వీటిని పరిగణలోకి తీసుకొని కాజా టోల్ ప్లాజాలో ఫీజులు తగ్గిస్తున్నారు.కమర్షియల్ కారుకు ప్రస్తుతం రూ 170 ఉండగా.. ఇక పైన రూ 120 వసూలు చేస్తారు. ఇతర వాహనాల ఫీజులు కూడా తగ్గిస్తున్నారు. అటు ఏలూరు వైపు ఉన్న పొట్టిపాడు టోల్ ప్లాజాలో ఈ రోజు అర్ధరాత్రి నుంచి టోల్ వసూళ్లు శాశ్వతంగా నిలిపి




వేయనున్నారు. దాని తరువాత కలపర్రు టోల్ ప్లాజా మాత్రమే కొనసాగుతుంది. ఇక పై గుంటూరు - ఏలూరు మధ్య కాజా, వెంకటపాలెం, వెదురుపావులూరు, కలపర్రు టోల్ ప్లాజాలు కొనసాగుతాయి. అదే విధంగా హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవే 65పై టోల్ రుసుములు స్వల్పంగా తగ్గనున్నాయి. ఏప్రిల్ ఒకటి నుంచి (మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నుంచి) ఈ కొత్త రుసుములు అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు.

# ఒంటిమిట్టలో ఘనంగా కోదండరాముని బ్రహ్మోత్సవాలు..

**కడప, మార్చి 31:** ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. ఈరోజు(మంగళవారం) ఉదయం మోహిని అలంకారంలో కోదండ రాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహిం చనున్నారు.రేపు(ఏప్రిల్ 1) రాత్రి అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం




జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పి ంచనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంక రించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు,

పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

# తిరుపతిలో ఎయిర్ పోర్టును తలదన్నేలా..

**తిరుపతి:** తిరుపతి రైల్వే స్టేషన్.. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కోట్లాది మందికి చిరపరిచితం. తిరుపతి, తిరుమల యాత్రికులకు ప్రధాన రవాణా కేంద్రంగా సేవలు అందిస్తోంది. పర్యావరణ హితమైన ఈ స్టేషన్‌కు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి 'గోల్డ్ రేటింగ్' లభించింది. తిరుపతి నగర పరిధిలో తిరుచానూరు, రేణిగుంట జంక్షన్, తిరుపతి వెస్ట్ హాల్ట్, చంద్రగిరి వంటి ఇతర రైల్వే స్టేషన్లు కూడా ఉన్నాయి.గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలో తిరుపతి రైల్వే స్టేషన్‌ను ఏ1 కేటగిరీగా వర్గీకరించారు. భారతీయ రైల్వేలలో అత్యధిక టిక్కెట్ బుకింగ్‌లు జరిగే స్టేషన్లలో ఇదీ ఒకటి. వందే భారత్ సహా అన్ని రకాల ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తోన్నాయి. ఇప్పటివరకు కనెక్టివిటీ లేని నగరాలకూ రైళ్లు రాకపోకలు సాగిస్తోన్నాయి. పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలు, రైళ్లు, ప్లాట్ ఫామ్‌ల సంఖ్యకు అనుగుణంగా దీన్ని



మరింత విస్తరింపజేస్తోంది కేంద్ర ప్రభుత్వం. దీన్ని ఆధునికీకరిస్తోంది.అంతర్జాతీయ విమానాశ్రయంలో తరహాలో తిరుపతి రైల్వే స్టేషన్ ను తీర్చిదిద్దుతోంది. దీనికి సంబంధించిన పనులు శరవేగంగా కొసాగుతున్నాయి. 400 కోట్ల రూపాయల వ్యయంతో స్టేషన్‌లో పలు సౌకర్యాల అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్లాట్‌ఫామ్స్, 1,200 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో 210 మంది కూర్చునే సామర్థ్యంతో కొత్త వెయిటింగ్ హాల్‌ను నిర్మించారు. ఈ ఆధునీకరణలో భాగంగా హై-స్పీడ్ వై-ఫై, ఎల్ఈడీ టీవీ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి.ప్లాట్‌ఫారం 1పై 100 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్లోక్‌రూమ్‌ను ఏర్పాటు చేసి, ప్రయాణీకుల సామాను భద్రపరచడానికి సుమారు 50 స్టీల్ రాక్‌లను అమర్చారు. బుకింగ్ కార్యాలయం, అనౌన్స్‌మెంట్ వ్యవస్థ, డిస్‌ప్లే బోర్డు ప్రాంతాలను పునరుద్ధరించారు. ప్లాట్‌ఫారం 1లో సుమారు 350 చదరపు మీటర్లకు పైగా ప్రీమియం లాంజ్‌ను నిర్మించారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించే దిశగా ఆధునీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక టాయిలెట్లు, విశాలమైన ఎయిర్ కాన్‌కోర్స్, టికెట్, సహాయక బూత్‌లు, సులభ ప్రవేశానికి వీలుగా ర్యాంపులు వంటి పలు ముఖ్యమైన పనులు ఇప్పటికే పూర్తయ్యాయి.మరోవైపు స్టేషన్‌లో సౌకర్యాలను కొనసాగుతున్నాయి.

# భారీ వర్షాలు, పిడుగులు, ఈదురు గాలులు బీ అలర్ట్..

**అమరావతి, మార్చి 31:** వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకున్నాయి. ద్రోణి ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో మారుతున్న వాతావరణం పై విపత్తుల నిర్వహణ శాఖ తాజా హెచ్చరికలు చేసింది. ఏపీలోని పలు జిల్లాలకు పిడుగ ుపాటుహెచ్చరిక చేసింది. భారీగా ఈదురు గాటులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. అదే సమయంలో వర్షాలు కురస్తాయని వెల్లడించింది. రెండు రోజుల పాటుగా అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ఏపీలో వాతావరణం మారింది. ద్రోణి ప్రభావం కారణంగా పలు ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో రాగల మూడు గంటల్లో ప్రకాశం, మార్కాపురం, నంద్యాల,చిత్తూరు జిల్లాల్లో



పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. 40-60కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అప్రమత్తం చేసింది. రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావం కారణంగా రానున్న రెండు రోజుల పాటు వాతావరణంలో మార్పులు సంభవించనున్నాయని అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో ముఖ్యంగా నేటి నుంచి రెండు రోజుల పాటు విజయనగరం, పార్వతీపురం మన్యం, మరియు పోలవరం పరిసర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.ఈ జిల్లాలకు తాజా అలర్ట్

వాతావరణంలో ఏర్పడుతున్న ఈ అనిశ్చితి వల్ల గాలి వేగం పెరగడంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మరియు ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా ఆకస్మికంగా ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తున్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండటం ప్రమాదకరమని తెలిపారు. పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉన్నందున పొలాలు, చెట్ల కింద లేదా విద్యుత్ స్తంభాల సమీపంలో తలదా చుకోవద్దని సూచించారు. రైతులు, గొర్రెల కాపరులు మరియు కూలీలు వర్షం కురిసే సమ యంలో సురక్షితమైన భవనాల్లోకి వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షం మరియు గాలివానల వల్ల కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందని, వాహనదారులు ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలని సంస్థ తెలిపింది.

# చల్లపల్లి పేలుడు ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత

**కృష్ణా జిల్లా:** చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన వాహనంలో పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. సీజ్ చేసిన టపాసులను తరలిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో ఎస్సై సహా నలుగురు పోలీసు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరాలు వెల్లడించారు. గతంలో స్వాధీనం చేసుకున్న టపాసులను స్టేషన్‌కు దూరంగా ఉన్న ఒక షెడ్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు వాటిని నిర్వీర్యం చేయడానికి తీసుకెళ్తుండగా ఈ పేలుడు జరిగినట్లు చెప్పారు.ప్రమాదంలో మొత్తం ఐదుగురు పోలీసు సిబ్బంది గాయపడగా, వారిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్పీ తెలిపారు. గాయపడిన వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి



ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని, ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై అంతర్గతంగా పూర్తి స్థాయి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# మహిళలకు నెలకు రూ.3వేలు.. అస్సాంలో బీజేపీ మ్యానిఫెస్టో రిలీజ్




**అస్సాం:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల వ్యవహారం పొలిటికల్ హీట్ రాజేస్తోంది. అస్సాంలో మొత్తం 126 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలోనే సీఎం హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. గౌహతిలోని పార్టీ కార్యాలయంలో 'సంకల్ప పత్రం' పేరుతో ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అస్సాం బీజేపీ అధ్యక్షుడు దిలీప్ సైకియా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. భారీ హామీలతో 'సంకల్ప పత్రం'.. ఈ మేనిఫెస్టోలో మొత్తం 31 కీలక హామీలను ప్రకటించిన బీజేపీ, తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి ?5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా యువత, మహిళలు, రైతులు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లు పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ పరిధిలో ఉన్న ప్రాంతాలు, షెడ్యూల్డ్ తెగల ప్రాంతాలకు మినహాయింపు ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధి రాబోయే ఐదేళ్లలో 2 లక్షల ఉద్యోగాల కల్పనపరిశ్రమలు, ఐటీ, వ్యవసాయ రంగాల్లో పెట్టుబడులు పెంపు యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ 'అరుణోదయ' పథకం కింద మహిళలకు నెలకు 3,000 ఆర్థిక సహాయం 'లఖ్‌పతి దీదీ' పథకం ద్వారా 40 లక్షల మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం స్వయం చేశారు.

# లబ్ధిదారులకు రెండు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు, రూ. 2,500 రీఛార్జ్ రేషన్ కార్డ్



**కేరళ :** కేరళ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తన మేనిఫెస్టోను ఇటీవల విడుదల చేసింది. వికసిత కేరళం నినాదంతో సంక్షేమం, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఈ కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ప్రత్యక్ష నగదు సహాయం నుండి మౌలిక సదుపాయాల విస్తరణ, సంస్థాగత సంస్కరణల వరకు పలు హామీలు ఇందులో ఉన్నాయి. ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కు ధీటుగా ఓటుబ్యాంక్ ను సాధించాలనే ఉద్దేశం కనిపించింది. నిత్యావసరాలు, మందులు..కొద్దిసేపటి కిందటే తిరువనంతపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖరన్, ఇతర నాయకులు ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజల కోసం నిర్దుష్ట సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చారు. పేద, బీపీఎల్ కుటుంబాల మహిళల కోసం భక్ష్య ఆరోగ్య సురక్షా కార్డ్ ను బీజేపీ ప్రతిపాదించింది. ఈ కార్డు ద్వారా నిత్యావసరాలు, మందుల కొనుగోలుకు నెలకు రూ. 2,500 రీఛార్జ్ అందుబాటులో ఉంటుంది. ప్రతినెలా రూ. 3,000 పింఛను..పేద మహిళా కుటుంబ పెద్ద, వితంతువులు, 70 ఏళ్లు పైనున్న సీనియర్ సిటిజన్లకు ప్రతినెలా రూ. 3,000 పింఛను అందిస్తామని హామీ ఇచ్చింది. ఓనం, క్రిస్మస్ పండుగల సందర్భంగా ఏడాదికి రెండు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లను అందజేస్తామని హామీ ఇచ్చింది. ప్రతి ఇంటికి నెలకు 20,000 లీటర్ల ఉచిత నీటిని అందిస్తామని కూడా మేనేఫెస్టో ప్రకటించింది. వ్యవసాయ రంగంలో, అవసరమైన అన్ని పంటలకు కనీస మద్దతు ధర రక్షణ కల్పిస్తామని బీజేపీ పేర్కొంది. ఆయుష్మాన్ భారత్ పీఎంజేఏవై..ప్రస్తుతం ఉన్న భూమి, అటవీ చట్టాలకు సవరణలు చేయడం ద్వారా తోటల భూముల్లో బహుళ పంటల సాగుకు అనుమతిస్తామని పేర్కొంది. ఆరోగ్య సంరక్షణకు మేనిఫెస్టోలో ప్రముఖ స్థానం కల్పించారు.

# దేశంలోనే టూప్ టూరిస్ట్ ప్లేస్ లు తక్కువ ఖర్చుతో ఇలా చూసేయండి..



**హైదరాబాద్, మార్చి 31:** వేసవికాలంలో ఫ్యామిలీతో కలిసి మంచి ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా..? దేశంలోని టాప్ టూరిస్ట్ ప్రాంతాలను చుట్టేయాలని ఉందా..? అయితే వేలకు వేలు అవసరం లేకుండా తక్కువ ఖర్చుతోనే భారత్ లోని చారిత్రక ప్రాంతాలు, ప్రకృతి రమణీయమైన తీర ప్రాంతాలు, పర్వతాలను చుట్టేసి రావచ్చు. కేవలం రూ. 10,000 తోనే దేశంలో అత్యంత పేరుపొందిన పర్యటక ప్రాంతాలను సందర్శించే అవకాశం ఉంది.దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ముందుగా చెప్పుకోవాల్సింది రాజస్థాన్ లోని జైపూర్. జైపూర్ ను పింక్ సిటీగా కూడా పిలుస్తుంటారు. బడ్జెట్ లో టూర్ చేయాలనుకునేవారికి జైపూర్ బెస్ట్ ఎంపిక అని చెప్పొచ్చు. జైపూర్ లో రోజువారీ ఖర్చులు సగటున 1,200 నుంచి 1,500 మేర మాత్రమే ఉంటాయి. నైట్ హాస్టల్స్ రూ. 400 నుంచి స్టార్ట్ అవుతాయి. అలాగే బడ్జెట్ హోటల్స్ రూ. 700 నుంచి రూ. 1200 మధ్య ఉంటాయి. జైపూర్ ఎంతో ప్రాచీనమైన నగరం. ఇక్కడి చరిత్ర, సంస్కృతి , ఆహారాన్ని ఆస్వాదించడానికి పింక్ సిటీకి వెళ్లవచ్చు.ఇక బడ్జెట్ లో వెళ్లగలిగే మరో టూరిస్ట్ ప్రాంతం పాండిచ్చేరి. బస్సులు, రైళ్లలో పాండిచ్చేరికి చేరుకోవచ్చు. పాండిచ్చేరిలో కాస్ట్ ఆఫ్ లివింగ్ తక్కువే. ఇక్కడి వైట్ హౌజ్, అరబిందో ఆశ్రమం చుట్టూ డార్మ్ బెడ్లు 400 నుంచి 600 మధ్య అందుబాటులో ఉంటాయి. అలాగే ప్రైవేట్ రూమ్ లు 900 నుంచి 1500 వరకు లభ్యం అవుతాయి. పర్యటకులు ఓ సైకిల్ ను అద్దెకు తీసుకుని పర్యటక ప్రాంతాలను సందర్శించే అవకాశం ఉంది. ఇక్కడ కేఫ్స్ లో రోజుకు లభిస్తుంది.

# పేర్ని నానిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం.. బఫూన్ అని వ్యాఖ్య



**అమరావతి :** వైసీపీ సీనియర్ నేత, ఏపీ మాజీ మంత్రి పేర్ని నానిపై ఏపీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. పేర్ని నానిని ఒక బఫూన్‌గా అభివర్ణించారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్‌తోపాటు పేర్ని నానిని లక్ష్యంగా చేసుకుని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బందరులో ఒక బఫూన్ ఉన్నాడని, షాడోలను అడ్డుపెట్టుకుని అక్రమంగా చెరువులు తవ్వించాడని, మడ అడవులను సైతం ఆక్రమించి చెరువులుగా మార్చాడని పేర్ని నానిని ఉద్దేశించి మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు చేశారు. అధికారులను బ్లాక్ మెయిల్ చేసి భూములు దోచుకోవడానికి నాని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో ఇలాంటి అక్రమాలకు తావులేదని అన్నారు. తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని ఇప్పటికే

# ఆ పార్టీ కండువా కప్పుకొన్న టెన్నిస్ దిగ్గజం రాజకీయాల్లో ఎంట్రీ



**బెంగాల్ :** అసెంబ్లీ ఎన్నికల వేళ.. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. భారతీయ జనతా పార్టీలో చేరారు. కొద్దిసేపటి కిందటే ఆయన ఆ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర మాజీ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్ సమక్షంలో కాషాయ కండువాను కప్పుకొనారు. అనంతరం ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ చేరిక ప్రాధాన్యం సంతరించుకుంది. బీజేపీకి బలాన్ని ఇచ్చినట్టయింది.యువత, క్రీడాభిమానులను ఆకర్షించేందుకు బీజేపీ చేపట్టిన వ్యూహాత్మక అడుగుగా దీన్ని పరిగణిస్తున్నారు. భారత చరిత్రలో అత్యంత విజయవంతమైన టెన్నిస్ క్రీడాకారులలో ఒకరైన పేస్ రాజకీయ ప్రవేశం తీవ్ర చర్చకు దారితీసింది. ప్రస్తుతం ఎన్నికల వేడిలో ఉన్న పశ్చిమ బెంగాల్ రాజకీయాలకు ఇది కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు, అనేక గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన పేస్ రెండో ఇన్నింగ్ ను ఆరంభించినట్టయింది.ఈ ఎన్నికల్లో లియాండర్ పేస్ పోటీ చేయకపోవచ్చు. ప్రచారంలో కీలక పాత్ర పోషించడం ఖాయం. ఆయన పాపులారిటీ యువ ఓటర్లపై సానుకూల ప్రభావం చూపుతుందని పార్టీ నమ్ముతోంది. 1973 జూన్ 17న కోల్‌కతాలో జన్మించారు పేస్. క్రీడా నేపథ్యంలో పెరిగారు. ఆయన తండ్రి వెంకట్రామన్ 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో హాకీలో కాంస్యం గెలిచారు. తల్లి జెన్నిఫర్ పేస్ 1980 ఆసియా బాస్కెట్‌బాల్ జట్టుకు నాయకత్వం వహించారు. గత ఏడాది లియాండర్ తండ్రి కన్నుమూశారు.1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్‌లో బ్రెజిల్‌కు చెందిన ఫెర్నాండో మెలిగెనిని ఓడించి పేస్ కాంస్యం గెలిచారు. వ్యక్తిగత ఒలింపిక్ పతకం గెలిచిన కేడీ జాధవ్ తర్వాత కారుడు ఆయనే.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘన.. టీవీకే చీఫ్ విజయ్‌పై కేసు నమోదు



**తమిళనాడు:** తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ చీఫ్ విజయ్‌కు ఎన్నికల సంఘం షాకిచ్చింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు విజయ్‌పై ఈసీ కేసు నమోదు చేసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించినందుకు పెరావల్లూర్ పోలీస్ స్టేషన్‌లో విజయ్‌పై కేసు నమోదైంది. ఒక పబ్లిక్ మీటింగ్ సందర్భంగా రూల్స్ అతిక్రమించినందుకుగాను, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయ్‌పై కేసు రిజిష్టర్ చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడులో ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.దీంతో రాష్ట్రమంతా ఎన్నికల వేడి మొదలైంది. ఈ నేపథ్యంలో టీవీకే చీఫ్ విజయ్ రాష్ట్రమంతా పర్యటిస్తున్నారు. ఇటీవల ఒక బహిరంగ సభ సందర్భంగా నిబంధనల్ని ఉల్లంఘించినట్లు ఈసీ ఆరోపించింది. అధికారుల అనుమతి లేకుండా సభలో ఏకంగా 30 లౌడ్ స్పీకర్లు ఉపయోగించాడని, అలాగే 5,000 మందికి మించి ప్రజలు సభకు హాజరయ్యారని, దీనివల్ల ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆరోపిస్తూ ఈసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే, రోడ్లు బ్లాక్ చేయడం, అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోవడం, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వంటి అంశాల్ని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో విజయ్‌పై ఐదు సెక్షన్ల కింద కేసు నమోదైంది. విజయ్‌తోపాటు సభకు హాజరైన దాదాపు 5,000 మంది పార్టీ కార్యకర్తల్ని కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు సమాచారం. దీనిపై తదుపరి చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.ఇక, విజయ్ ఇప్పటికే తన ఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ సమర్పించారు. తనకు రూ.603 కోట్ల స్థిర, చర ఆస్తులున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో విజయ్ పార్టీ టీవీకే ఒంటరిగానే పోటీ చేస్తోంది. అన్ని స్థానాలకు ఆయన అభ్యర్థుల్ని ప్రకటించారు. తమిళనాడులోనే కాకుండా, పుదుచ్చేరికి కూడా అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. టీవీకే పార్టీకి ఇవే తొలి ఎన్నికలు.234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న ఎన్నికలు జరగబోతున్నాయి.

# దేశంలో భారీ ఉగ్రకుట్ర.. ఢిల్లీలో లష్కరే తొయిబా ఉగ్రవాది అరెస్ట్.. సంచలన నిజాలు వెల్లడి



**న్యూఢిల్లీ:** దేశంలో భారీ ఉగ్రకుట్ర బయటపడింది. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబాకు సహకరిస్తున్న షబ్బీర్ అహ్మద్ అనే ఉగ్రవాదిని ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి ఉగ్రదాడులకు సంబంధించి కీలక సమాచారాన్ని సేకరించారు. ఈ విచారణలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుళ్లకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని వాణిజ్య ప్రాంతాలు, హిందూ దేవాలయాలే టార్గెట్‌గా ఎంచుకున్నట్లు వెల్లడైంది.విశ్వసనీయ సమాచారం ప్రకారం.. బంగ్లాదేశ్ కేంద్రంగా పని చేసే ఉగ్రసంస్థలతో, అలాగే పాక్ ఉగ్రవాద సంస్థలతోనూ ఢిల్లీకి చెందిన షబ్బీర్ అహ్మద్ సంబంధాలు కలిగి ఉన్నాడు. దేశంలోని కీలక ప్రదేశాలకు సంబంధించిన సమాచారాన్ని అతడు లష్కరే తొయిబా వంటి సంస్థలకు చేరవేశాడు. ఢిల్లీలోని ప్రధాన కేంద్రాల్ని వారు లక్ష్యంగా ఎంచుకుని, అనేక ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేశారు. ఢిల్లీలోని హిందూ ఆధ్యాత్మిక కేంద్రాలైన కల్కాజి టెంపుల్, చాతర్‌పూర్ టెంపుల్, లోటస్ టెంపుల్‌లతోపాటు ప్రధాన వాణిజ్య కేంద్రాలైన కొన్నాట్ ప్లేస్, పహర్‌గంజ్ వంటి కమర్షియల్ హబ్స్ ను ఎంచుకున్నారు. షబ్బీర్ అహ్మద్ వాటిని మొత్తం పరిశీలించి, అక్కడి వివరాల్ని వీడియోలుగా చిత్రీకరించి, వాటిని పాక్ ఉగ్రసంస్థలకు చేరవేశాడు. షబ్బీర్ ఒంటరిగా తిరుగుతూ ఆ ప్రదేశాల వివరాల్ని సేకరించాడు. అతడు బంగ్లాదేశ్, పాక్ ఉగ్రవాద సంస్థలతోపాటు ఐఎస్ఐ వంటి పాక్ ఇంటెలిజెన్స్ సంస్థలతో కూడా కలిసి పని చేస్తున్నాడు.బంగ్లాదేశ్‌లో ఒక కొత్త తీవ్రవాద సంస్థను స్థాపించాలనే లక్ష్యంలో భాగంగా షాబిద్, మిగతా ఉగ్రవాదులు కలిసి పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో సభ్యుల్ని చేర్చుకోవడం, చేస్తున్నారు.

# దావూద్ ఇబ్రహీం వైట్‌హౌజ్‌ను చూశారా ధురంధర్ మూవీలో ఆ సీన్ ఓ హైలెట్




**ముంబై:** ధురంధర్ 2ఫిల్మ్ ప్రస్తుతం బాక్సాఫీసును షేక్ చేస్తోంది. ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలోని రికార్డులన్నీ ఇప్పటికే బ్రేక్ చేసింది. ఆ స్పై థ్రిల్లర్ మూవీని తీసేందుకు డైరెక్టర్ ఆదిత్య ధార్ చాలా రిస్క్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రతి సీన్‌ను అత్యద్భుతంగా చిత్రీకరించేందుకు అన్ని ప్రయత్నాలు చేశాడు. అయితే ధురంధర్-2 ఫిల్మ్‌లో.. గ్యాంగ్‌స్టర్ దావూద్ ఇబ్రహీం ఇంటిని చూపించిన తీరు ఓ హైలెట్. కరాచీలో దావూద్ ఉన్నట్లు ఆ ఫిల్మ్‌లో ప్రజెంట్ చేశారు. హీరో పాత్ర పోషించిన రణ్‌వీర్.. హమ్జా అలీ పాత్రలో ఓ సందర్భంలో ఆ ఇంటికి వెళ్తారు. దావూద్ ఇబ్రహీంను పరిచయం చేసే సీన్‌ను.. డైరెక్టర్ చాలా స్టయిల్‌గా ప్రజెంట్ చేశారు. వైట్‌హౌజ్ 13, క్లిఫ్టన్ అన్న అడ్రస్‌తో ఆ ఇంటిని చూపించాడు. కెమెరా మ్యాజిక్‌తో ఆ ఇంటి అందాన్ని చూపించిన వైనం అనిర్వచనీయం. బాడే సాబ్ దావూద్‌ను కలిసేందుకు వెళ్దామని మేజర్ ఇక్బాల్.. హీరో హమ్జాతో చెప్తాడు. ఇక ఆ సీన్ మొదలుకుని, వైట్‌హౌజ్ ఇంటికి వెళ్లే వరకు ఉన్న ప్రతి ఫ్రేమ్ అద్భుతమే అని చెప్పాల్సి వస్తుంది. కరాచీలోని లయరీ ప్రాంతంలో హమ్జా ఫేమస్ అయ్యాడని, అతన్ని దావూద్‌కు పరిచయం చేసేందుకు బడే సాహబ్ ఇంటికి తీసుకెళ్లారు. లయరీ స్లమ్ ప్రాంతానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ ఇంటిని చూపించిన తీరు సినీ ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంటుంది.హమ్జా వెళ్తున్న కారు బడే సాహెబ్ దావూద్ ఇంటికి కొన్ని మీటర్ల దూరంలో ఉన్నప్పుడు ఆ సీన్‌ను సూపర్‌గా చూపించాడు డైరెక్టర్. దావూద్ ఇబ్రహీం నిషిద్ధ ఇంటిని ఓ లాంగ్ షాట్ ద్వారా కళాత్మకంగా తెరకెక్కించాడు. వాస్తవానికి దావూద్ ఇంటి గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదు. కానీ ఈ ఫిల్మ్‌లో డైరెక్టర్ ఆదిత్య ధార్ ఆ ఇంటిని చూపేందుకు చేసిన ప్రయత్నం అసాధారణమే. రెడ్ బ్లాక్ లెటర్స్‌తో తెలుపు రంగు ప్రహరీ గోడపై దావూద్ ఇంటి అడ్రస్ రాసి ఉంటుంది. భారీ సైజులో ఉన్న తెలుపు రంగు ఇంటిని చూపించారు. ఆ ఇంటికి పెద్ద సైజులో గోల్డెన్ డాలర్ గుర్తులు ఉన్నాయి. ఆయుధాలతో ఆర్మ్‌డ్ గార్డ్స్ గేటు వద్ద రక్షణగా ఉన్నారు. ఇక ఎంట్రీ గేటు పిల్లర్లపై రెండు భారీ సైజు డేగలను కూడా ఆకర్షణీయంగా చూపించారు. ప్రధాన పాత్రధారుడు హమ్జ్జ? ఆ ఇంట్లోకి ప్రవేశించే సన్నివేశాన్ని కూడా క్లాసికల్‌గా ప్రజెంట్ చేశారు.

# ఆలయంలో తొక్కిసలాట.. 8 మంది మహిళలు దుర్మరణం



**బీహార్ :** బీహార్ రాష్ట్రంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం నలంద జిల్లాలోని ఓ ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 8 మంది మహిళా భక్తులు మృతి చెందగా.. మరో డజనుకు పైగా భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. నలంద జిల్లా బీహార్ షరీఫ్ నుంచి దాదాపు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. చైత్ర మాసం చివరి మంగళవారం కావడంతో తెల్లవాంఁజాము నుంచే భక్తులు వేల సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణం సామర్థ్యానికి మించి జనం రావడంతో పరిస్థితి అదుపు తప్పింది. అధికారుల నిర్లక్ష్యం, కనీస ఏర్పాట్లు లేకపోవడమే ఈ పెను విషాదానికి కారణమని స్థానికులు మండిపడుతున్నారు. దైవదర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు ఒకేసారి గర్భాలయం వైపు దూసుకు రావడంతో తీవ్రమైన తోపులాట మొదలైంది. భారీ జనాన్ని నియంత్రించేందుకు అక్కడ తగినంత మంది పోలీసులు గానీ.. వాలంటీర్లు గానీ లేకపోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు పడిపోవడంతో తొక్కిసలాట జరిగింది. ఊపిరాడక, కాళ్ల కింద నలిగి 8 మంది మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. మరికొందరు స్పృహ తప్పి పడిపోయారు.

ప్రమాదం జరిగిన తర్వాత ఆలయ ప్రాంగణం ఆర్తనాదాలతో మారుమోగిపోయింది. స్పృహ కోల్పోయి నేలపై పడి ఉన్న మహిళలను కాపాడేందుకు తోటి భక్తులు శతవిధాలా ప్రయత్నించారు. కొందరికి సీపీఆర్ చేసి ప్రాణం పోసే ప్రయత్నం చేయగా.. మరికొందరు స్పృహ తప్పిన వారి ముఖంపై నీళ్లు చల్లుతూ.. నోట్లో వేళ్లు పెట్టి శ్వాస ఆడుతుందో లేదో అని చూస్తూ విలపించడం అక్కడి భయానక పరిస్థితికి అద్దం పట్టింది. ఈ తొక్కిసలాట ఘటనలో ప్రాణ భయంతో అరిచిన కేకలు చూపరుల మనసులను కలిచివేస్తున్నాయి.ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాట్నా నుంచి దర్శనం కోసం వచ్చిన మమతా దేవి అనే భక్తురాలు మాట్లాడుతూ.. "ఇక్కడ ప్రతి మంగళవారం రద్దీ ఉంటుందని అందరికీ తెలుసు. కనీసం అంబులెన్స్ సౌకర్యం కూడా ముందుగా ఏర్పాటు చేయలేదు. ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక అధికారులు వస్తున్నారు. సరైన బారికేడ్లు, జన నియంత్రణ ఉండి ఉంటే ఈరోజు ఈ ప్రాణాలు పోయేవి కావు" అని కన్నీటి పర్యంతమయ్యారు.కొనసాగుతున్న సహాయక చర్యలుఘటన జరిగిన కొంతసేపటికి పోలీసులు, వైద్య బృందాలు అక్కడికి చేరుకున్నాయి. గాయపడిన వారిని వెంటనే బీహార్ షరీఫ్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆలయ పరిసరాల్లో భారీగా మోహరించారు.

# బీజేపీలో చేరిన టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్



**న్యూఢిల్లీ:** భారతీయ టెన్నిస్ క్రీడాకారుడు, లెజెండరీ ప్లేయర్ లియాండర్ పేస్ ఇవాళ భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ సీనియర్ నేతలు, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు సమక్షంలో లియాండర్ పార్టీలో చేరారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పేస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కోల్‌కతాలో పేస్ కలిశారు.దీంతో టెన్నిస్ స్టార్ బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు వినిపించాయి. 2021లో లియాండర్ పేస్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2022 గోవా ఎన్నికల్లో అతను ఆ పార్టీ తరపున ప్రచారం నిర్వహించాడు. కానీ పేస్ ఆ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీపడలేదు.

బీజేపీలో చేరిన తర్వాత పేస్ మాట్లాడారు. తన జీవితంలోని 40 ఏళ్ల పాటు దేశానికి ఆడానని, అనేక టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించానని, డేవిస్ కప్, ఒలింపిక్స్‌లో ఆడి తనకు, తన కుటుంబానికి, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు కొత్త ఫీల్డ్‌లోకి ఎంటర్ అవుతున్నానని, తన సోదరులు తనకు బాధ్యతను అప్పగించారని, ఈ దేశానికి, యువతకు సేవ చేయాలని ఉందన్నారు. ప్రజాసేవ బాధ్యతలు అప్పగించిన ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా, నతిన్ నబిన్‌లకు ఆయన థ్యాంక్స్ చెప్పారు.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 ROAD NO 2, MADHRA NAGAR MANSURABAD LBNAGAR R R DIST , TELANGANA, Published from BATTU PUBLICATIONS, H.NO PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD ,LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876